

# ఆనంద యోగం

ఫలహారాలు పూర్తి అయ్యాయి.

అప్పారావు టైము చూసుకుంటున్నాడు.

" వాచీ ఆగిపోయిందా అల్లుడూ ! పెండ్లిలో కొత్తది కొనిస్తాను". నరసింహం చెప్పాడు.

అప్పారావు ఉలిక్కి పడ్డాడు. 'ఆలూ లేదు – చూలు లేదు – కొడుకు పేరు సోమలింగం' అని సామెత చెప్పినట్లుంది. ఇంత వరకు వధువును తను చూడలేదు. నచ్చిందని చెప్పలేదు. అప్పుడే యితగాడు జెట్‌స్పీడ్‌లో తనను అల్లుడు అని సంబోధిస్తున్నాడు. ఏమిటి చెప్మా అని విస్మయం చెందాడు సదరు అప్పారావు.

" అది కాదండి – మేం వచ్చింది టిఫిన్లు తినడానికనుకుంటున్నారా? ఆ మాత్రం టిఫిన్లు – కాఫీలు మేమూ చేసుకోగలం!" అప్పారావు తల్లి అనసూయమ్మ చురక అంటించింది.

" ఏమాటకామాటే ! ఫలహారాలు దివ్యంగా ఉన్నాయి. అమ్మాయేనా చేసింది." అప్పారావు తండ్రి సుబ్బారావు అడిగాడు.

" ఊ, చేసింది!" అశ్వత్థామ హతః కుంజరః – లాగా సగం నిజం చెప్పాడు 'అమ్మాయి' లోని దీర్ఘాన్ని – యింకొంచెం కత్తరించేస్తే – వాళ్ళమ్మ చేసింది అన్నది సత్యం.

" నాన్నా ! నాకు అర్జెంటు పనులున్నాయి" – సదరు వరుడు అప్పారావు నసిగాడు తండ్రిని చూసి.

" మీనాక్షి ! అమ్మాయి రెడీనా ! కాస్త ప్రవేశపెట్టు – ఆలశ్యం అవుతున్నది– అవతల దుర్ముహూర్తం ఎ.పి. ఎక్సుప్రెసు స్పీడులో వచ్చేస్తున్నది." నరసింహం కుర్చీలోంచి లేవకుండానే లోపలికి ఓ గావుకేక పెట్టాడు.

పెళ్ళికూతురు నెమ్మదిగా వచ్చింది.

అప్పారావు నిజంగా కంగారు పడ్డాడు.

సదరు సుకుమారి వంక వీక్షించాడు. గుండె స్పీడు పెరిగిపోతున్నది. అరే ! తను ఎలా పొరపడ్డాడు. ఈమె కింకా పెండ్లి కాలేదా ! పదిమందిని కన్నట్లు అంతలావుగా ఉందేమిటి చెప్మా అని కించిత్తు చింతించాడు.

పెళ్ళి కూతురు తల్లి మీనాక్షి గొంతు సవరించుకుంది.

" లలిత మా ముద్దుల మూడవ కూతురు. ఈమె కాలు బంగారం! ఈమె పుట్టింతర్వాతే మాకు కలిసొచ్చింది. అంతకుముందు మా వారు అడుక్కుతినలేదు కాని - కడుపునింపు కోవడానికి నానా తిప్పలు పడేవారు- ఇది పుట్టింతర్వాత అదేం కాలు మహిమో కాని... సిరి తలుపు తట్టి మరీ వచ్చింది. కార్లు - నౌకర్లు - బ్యాంకు బ్యాలెన్సు - ఇళ్ళు - ఒకటేమిటి అన్నీ - వైభవలక్ష్మిని వెంట పెట్టుకుని వచ్చింది. ఇప్పుడు తనకు పెండ్లి చేయాలంటే మాకే బాధవేస్తున్నది" మీనాక్షి చెప్పింది.

" అమ్మాయికి ఏ మాత్రం యిస్తారేమిటి?" అనసూయమ్మ అనాసక్తంగా అడిగింది.

" దాని గురించి మీరు దిగులు పడద్దు - పెట్టిపోతల్లో ఈ నరసింహం ఎముకలేనివాడు - అల్లుడూ అమ్మాయిని చూసి సిగ్గుపడితే ఎలా నాలుగు ప్రశ్నలు వెయ్యి - మాకూ ముచ్చటగా ఉంటుంది." నరసింహం అడిగాడు.

అప్పారావుకు మహాకోలా తాగినా లలితను చూడగానే నాలుక తడారిపోతున్నది. 'అయిననూ హస్తినకు పోయి రావలె' అన్నట్లు మాటలు సంధించడానికి సిద్ధమయ్యాడు.

" ఎంత దాకా చదివావు?"

" నేను చదవలేదు - వాళ్ళు చదివించారు" చెప్పింది. గొంతు కూడా ఆకారానికి తగ్గట్టు లావణ్యంగా ఉంది.

" అదే ఎంత దాకా " రెట్టించాడు.

" ఏడవక్లాసు... అనుకుంటా.." చెప్పింది.

అప్పారావుకు ఏడుపే తక్కువ. ఈ సుకుమారి ఆరు కూడా పాసయిందో లేదో అనుకున్నాడు- ఆటోమేటిక్ ప్రమోషన్లుకదా !

" పాడడం వచ్చా !" అనసూయమ్మ అడిగింది.

" అంత అవసరం నాకు లేదు - పాటలు వినాలనిపించినప్పుడు ఏ సీడీనో - టేపో - టీవీనో ఆన్ చేస్తాను" లలిత లాజిక్కుగా మాట్లాడింది.

" భరతనాట్యం గట్రా నేర్చుకుందా!" సుబ్బారావు అడిగాడు.

" ఆ ! ప్రవేశముంది... ఈ ఊళ్ళో సరియైన టీచర్లు దొరకరు. అప్పటికీ కష్టపడి ఓ నలుగుర్ని పెట్టుకున్నాను కూడా ! అదేం ఖర్మో ఓ వారం నేర్పేసరికి వాళ్ళకు జ్వరాలు - వాంతులు అయి పారిపోయేవారు" నరసింహం చెప్పాడు.

' వాళ్ళు కాబట్టి బతికి బట్టకట్టారు నేనయితే ఏకంగా పైకి పోయేవాడిని - అయినా ఈ బిల్డింగు కట్టించిన ఇంజనీరుకు సన్మానం చేయాలి. ఈవిడగారు భరతనాట్యం చేస్తున్నా భరించింది అంటే - జోహార్లు' అప్పారావు మనసులో అనుకున్నాడు.

" వంట వచ్చా ! ఇందాక ఫలహారాలు బాగున్నాయి" సుబ్బారావు యికిలించాడు.

" ఆ డిపార్టుమెంటు నాది కాదు - అయినా అనాదిగా వంటలో ప్రావీణ్యం సంపాదించింది మగాళ్ళేకదా!" లలిత సుకుమారంగా పలికింది.

" ఏమోయ్ ! అల్లుడూ అమ్మాయిని లోపలికి పంపనా? ఇంకేవైనా మాట్లాడేవి ఉన్నాయా?" నరసింహం అడిగాడు.

" ఆ ! ఒక్క ప్రశ్న ! కరణం మల్లీశ్వరి గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అప్పారావు అడిగాడు.

" ఆమెకు వచ్చిన అవకాశాన్ని వాడుకుంది. కాని నాలాంటి వాళ్ళకు ఆ అవకాశం రావడం లేదు" చెప్పింది.

" మీ హాబీలు ఏమిటి?"

" వెన్నెల్లో కూర్చుని వేడి వేడి పకోడీలు కేజీలు కేజీలు నములుతూ ... మహాకోలాలు సేవిస్తూ... సీడీ వింటూ... నా కాబోయే శ్రీవారితో డాన్సు చేస్తున్నట్లు ఊహించుకుంటుంటే... అబ్బా - భలే ఉంటుందిలే ఆహాయి..."

" నాన్నా ! ఇంక వెళదామా?" అప్పారావు లేచాడు.

" అల్లుడూ ! పర్సనల్‌గా అమ్మాయితో మాట్లాడుతావా?" నరసింహం అడిగాడు.

" అబ్బే ఏం లేదు పోదాం!" అప్పారావు లేచాడు.

అందరూ లేచారు - ఇంతలో సింహగర్జన వినిపించింది. "ఆగండి! నేను ఆయనతో మాట్లాడాలి కొంచెం పర్సనల్‌గా !" లలిత చిలకపలుకులు పలికింది చివరి మాటలకు.

అప్పారావుకు గుండె జారుకుంది. అయినా మొగ వెధవ కాబట్టి బయటపడకూడదు.

" ఇంకేం - మనం బయటకు వెళదాం!" నరసింహం మిగతావారిని తీసుకుని నిష్క్రమించాడు.

అప్పారావుకు చిరుచెమటలు పడుతున్నాయి.

" ఇంకో కోలా కావాలా!" కిలకిల నవ్వుతూ అడిగింది.

కోలా కాస్త తాగింతర్వాత కొంచెం కుదుట పడ్డాడు అప్పారావు.

" నాలో ఏం చూసి నన్ను ప్రేమిస్తున్నారు?" సూటిగా అడిగింది.

ఉలిక్కి పడ్డాడు - ప్రేమా - దోమా - నా బొంద అనుకుని "అట్లాగని ఎవరైనా మీకు చెప్పారా!" అని అడిగాడు.

" ఒకళ్ళు చెప్పేదేంటి ! నాకు బాడీలాంగ్వేజి వచ్చు - ఇందాకటినుంచి నన్నే కళ్ళప్పగించి చూస్తూ ఉంటేనూ - ఐ లైక్‌యూ సోమచ్!" చెప్పింది లలిత.

" ఇటీజ్ టూమచ్!" అప్పారావు నసిగాడు చికాగ్గా !

" హనీమూన్‌కు ఎక్కడికి వెళదాం!" లాలనగా అడిగింది.

హనీమూనా, నా బొందా – నిన్ను చేసుకుంటే అది హాట్‌మూనే అని అనాలనుకుని... "ఇంకా ఏమీ అనుకోకుండానే – చాలా దూరం ఆలోచిస్తున్నారు" అన్నాడు.

" ఈ కాలం అన్నీ ప్లానింగు కావాలి ! ముహూర్తం వీలైనంత తొందరగా పెట్టించండి.." సిగ్గుపడుతూ చెప్పింది లలిత.

" అయామ్‌సారీ – నేనింకా ఏదీ ఆలోచించలేదు. అసలు చేసుకోవాలో వద్దో ఆలోచించుకోవాలి!" ధైర్యంగా చెప్పాడు అంత్య నిష్ఠూరం కంటే ఆదినిష్ఠూరం మేలని.

లలిత చివాల్న తలెత్తి చూసింది. ఆమె కళ్ళల్లో కోపం ! " ఏం ? నాలో ఏం తక్కువైందని ఆలోచించాలి!" అడిగింది.

" అరే ! తక్కువైందనికాదు – అన్నీ ఎక్కువే ! అదే నా కొచ్చిన ఇబ్బంది–" తడబడుతూ చెప్పాడు.

" అంటే ... నాకు అందం లేదా – ఐశ్వర్యం లేదా – అంతస్తు లేదా – సంస్కారం లేదా–" నిలదీసింది.

బిక్కచచ్చిపోయాడు అప్పారావు. అస్సలు ఈ సంబంధం అతనికిష్టం లేదు. మధ్యవర్తి ఎన్నో ఆశలు కల్పించాడు అతని తల్లిదండ్రులకు. కట్నం భారీగా ముడుతుందని – ఏలోటూ చెయ్యరని – అచ్చట్లు – ముచ్చట్లు బాగా చేస్తారని. అందుకని పల్లెటూరు సంబంధం అంటే అతనికిష్టం లేకపోయినా తల్లిదండ్రుల బలవంతం మీద వచ్చాడు –ఏదో చూసి నచ్చలేదని చెబుదామని.


" ప్లీజ్, నన్ను కాదనకండి – మీది నూరవ సంబంధం ! నాకు లక్కీ నెంబరు నూరు. మీరు కాదంటే ఆత్మహత్య చేసుకుంటాను. నాకు పెండ్లి కాలేదని మానాన్నకు గుండె జబ్బు వచ్చింది... మా అమ్మ నిక్కి చిక్కి సగం అయిపోయింది. మీకెంత కావాలన్నా యిస్తాం. ఏం కావాలన్నా యిస్తాం!" ఆమె కన్నీరు కారుస్తూ అంది.


" కాని... కాని... మీరింత లావుంటే ఎలా ఎలా భరించాలి! అందుకే నా కిష్టం లేదు" చెప్పాడు.

" లావు ఒకటే గదా మీ సమస్య – నాకు కొన్ని నెలలు టైమివ్వండి – నాజుగ్గా తయారవుతాను." గోముగా చెప్పింది అతని చెయ్యి పట్టుకుని.

ఎక్కడ మీట నొక్కాలో అక్కడే నొక్కింది.

తరతరాలుగా మొగాడు ఆడదానికి లోకువైపోతున్నాడు. ఓ కంటి చూపుకు – ఓ కన్నీటి బిందువుకు లొంగిపోతున్నాడు. అప్పారావును ఆ బ్రహ్మ ప్రత్యేక పదార్థంతో చెయ్యలేదు. పైగా అతను పుట్టిందగ్గర్నుండి పరాయి స్త్రీలను ముట్టుకున్న పాపాన పోలేదు.


మనమ్మాయికి వరుడ్ని చూశా!
ఉల్లిపాయల వ్యాపారం లో
కోట్లు సంపాదించాట్ట!!
-AVM


మా హెయిరాయిల్ వాడితేనే, మా
జుట్టు ఇంత పొడుగైందని
చెప్పాలి! లక్షరూపాయలు
ఇస్తాం!!
-AVM


మీరిచ్చే ఐదు వేలకే పనిచేస్తా!
మీరు ఏడు వేలు ఇస్తున్నట్లు
లెటర్ ఇవ్వండి! జీతం ఏడు
వేలు వున్నప్పుడే
నాకు శోభనం
అన్నది నా భార్య!
AVM

ఆమె పాణిగ్రహణం చేసే సరికి నరాలు జివ్వుమంటున్నాయి.

పైగా అపోజిట్ పోల్సు అట్రాక్టు అవుతాయని సైంటిస్టులు ఏనాడో నొక్కి వక్కాణించారు.

"మైడియర్ అప్పారావు - మీ కోసం నేను బరువు తగ్గుతాను కాని నాకోసం మీరు బరువెక్కుతారా?" కళ్ళల్లో కళ్ళు పెట్టి చూస్తూ అడిగింది - మత్తుగా.

అతనికి నోట మాటరాక తలూపాడు.

ఆ తరువాత జరగవలసిన కార్యక్రమాలు జెట్ స్పీడులో జరిగిపోయాయి.

వివాహం వైభవంగా జరిగిపోయింది.

శోభనం ఆర్భాటంగా జరిగింది.

ఆ తరువాత తెల్సింది, నరసింహం అప్పారావు కోసం ఆమె జాతకం స్పెషల్‌గా తిరగ రాయించాడని - పైగా ఓ ఐదేళ్ళు తక్కువేశాడని. అంతా అయిపోయింతర్వాత చేసేదేముంది కనుక?

ఇద్దరూ ఓ రోజు సరదాగా పిక్‌నిక్ వెళ్ళి వస్తున్నప్పుడు రూపాయి బిళ్ళ వేసుకుని బరువు చూసుకున్నారు.

లలిత 110 కేజీలు తూగింది. అప్పారావు 48కి వచ్చాడు "లల్లీ - ఇదన్యాయం పెండ్లి అప్పుడు నువ్వు 100 కేజీలున్నావు. నేను 55 ఉన్నాను. అటువంటిది నువ్వు తగ్గాల్సింది పోయి పది పెరిగావు - నేను పెరగాల్సింది పోయి ఏడు తగ్గాను". లబలబ కొట్టుకున్నాడు - అర్భకుడైన అప్పారావు.

"డియర్ అప్పీ - చూడు నా తడాఖా ఈ రోజు నించి తగ్గక పోతే నా పేరు లలిత కాదు" అని భీషణ ప్రతిజ్ఞ పట్టింది.

లలిత నిజంగానే తన మాట పాటించాలని ప్రయత్నించింది.

ఆ రాత్రి నుండే భోజనం మానేసి టిఫిన్లు తినడం మొదలెట్టింది. ప్రొద్దున - మధ్యాహ్నం బాగా భుజించినా రాత్రికి మాత్రం ఓ అరడజను చపాతీలు చేసుకుని - ఓ అరకిలో ఆలు పల్లీ కూర లాగించేది... ఆపైన నీరసం రాకుండా ఉండాలని ఓ గ్లాసు బోర్నవిటా తాగేది. డైజేషను బాగా జరగాలని ఓ రెండు అరటి పండ్లు ఆరగించేది. నోటికి రుచి తగలాలని ఆపిల్సు, జామ, దానిమ్మలాంటి పండ్లను పంటికింద వేసుకునేది.

పెండ్లాం యింత కష్టపడుతూంటే తను మెక్కి తొంగుంటే లాభం లేదని ఆమెతోపాటు తనుకూడా రాత్రిపూట భోజనం మానేసి లైట్‌గా చపాతీలు-పండ్లు తీసుకోసాగాడు అప్పారావు.

ఓ రెండు నెలల తర్వాత ఖుషీ ఖుషీగా బరువు చూసుకుంటే ఆమె 120 కి వెళ్ళింది తను 45కు వచ్చాడు.

"ఛ ! ఛ ! అన్ని తప్పుడు మిషన్లు " అని విసుక్కుని ఇంకో రెండు మూడు చోట్ల డిజిటల్ మెషిన్లలో చూసుకున్నారు. ఏ రెండు గడియారాలు ఒకే సమయం చూపనట్లు - ఏ రెండు వెయింగ్ మెషిన్లు ఒకే బరువు చూపవు.

కాక పోతే అన్నీ ఆమె 117 కంటే ఎక్కువున్నట్లు ఇతడు 47 కంటే తక్కువున్నట్లు ధృవీకరించాయి. "డార్లింగ్ ! దీనికంటే నువ్వు రాత్రి పూట మీల్సు చేస్తే బాగుంటుందేమో, ఆలోచించు" అప్పారావు అడిగాడు.

"ఛ ! ఒకసారి ప్రతినపూనింతర్వాత తప్పడం పతివ్రత లక్షణం కాదు - రేపట్నించి స్విమ్మింగ్ చేస్తాను" అని చెప్పింది.

ఉదయాన్నే ఆ వూరు చెరువు దగ్గరికి పోయి ఆమె జలకాలు ఆడుతూ ఉంటే ఇతగాడు కాపలా కాసేవాడు. కాని ఆ వూరు కుర్రకారుకు ఉప్పంది... వాళ్ళూ చెర్లో ఈతలు కొట్టడానికి ఉరుకులు పరుగులు మీద రావడం మొదలెట్టారు. ఆ వూరి ప్రజలకు అదొక వినోదంగా మారింది.

ఆ బాధపడలేక అప్పారావు లలిత కాళ్ళవేళ్ళాపడి ఆ అలవాటు మానిపించాడు.

ఈత కొట్టడం వలన ఆకలి బాగా పెరిగి ఫలహారాలు - భోజనాలు కొంచెం ఎక్కువ తీసుకోవడంతో బరువు కొంచెం పెరిగింది. ఏమాటకామాటే చెప్పుకోవాలి - షేపులు పర్సనాలిటీ మటుకు బాగా వచ్చింది.

ఎవరో ఉపవాసం చేస్తే తగ్గుతారని చెప్పారు. ఇంకేం ఆమె మంచి ముహూర్తం చూసి కటిక ఉపవాసం చేసింది - మరుసటి రోజు కళ్ళు తిరిగి పడిపోయింది. డాక్టరు దగ్గరికి తీసుకుపోతే అటువంటి తప్పుడు పనులు చేయవద్దని వార్నింగు యిచ్చాడు.

" లల్లీ ! నువ్వు లావు తగ్గకపోయినా ఫర్వాలేదు - కాస్త ఆరోగ్యంగా ఉండు చాలు!" డీలాపడిపోయాడు అప్పారావు.

" నో ! నో ! పగలు కూడా అన్నం మానేసి పులకాలు కూరతింటాను - జ్యూసు తాగుతాను" అని చెప్పింది లలిత.

" అలా కాదులే బయట బజార్లో బరువు తగ్గే మాత్రలు అమ్ముతున్నారట - తీసుకొస్తాను వేసుకో !" చెప్పాడు.

అలాగే ఓ బాటిలు మాత్రలు తెచ్చి తినమనిచ్చాడు. రెండవ రోజుకే ఒళ్ళు తేలికైనట్లు అనిపించింది కాని తల తిరగడం - ఆకలి లేకపోవడం - నీరసం వగైరా పట్టుకున్నాయి. అలాగే ఓ వారం వాడే సరికి మంచం పట్టాల్సి వచ్చింది 'వద్దు తల్లీ' అని ఆ మాత్రలు బయట పారబోసాడు.

ఓ ఎక్సర్‌సైజు సైకిలు కొనిపించుకొని సైకిలు తొక్కడం మొదలెట్టింది. ఉదయం ఓ

అరగంట రాత్రి ఓ అరగంట. నడుం - తొడలు బాగా తగ్గినట్లు అనిపించాయి. కాని ఓ పదిహేను రోజులకు మెట్లు ఎక్కుతున్నా - దిగుతున్నా మోకాళ్ళు కలుక్కుమంటున్నాయి. క్రమంగా కీళ్ళనొప్పులు రావడం మొదలెట్టాయి.

ఆర్థోపెడిక్ సర్జన్ దగ్గరికి వెళితే మోకాలి చిప్పలు అరిగిపోయాయి. ఆపరేషన్ చేయాలన్నాడు. పరేషాన్ అయిపోయి ఆ ఛాయలకు పోలేదు. వెంటనే సైకిలు మూలపడేసింది. నెప్పులు మటుకు నిలిచిపోయాయి.

ఓ రోజు యింటికి ఓ పెద్ద మనిషి వస్తే తమ బాధ చెప్పాడు.

" బాబూ ! నేను ఆయుర్వేద మందులిస్తాను. కాని కటిక పథ్యాలు ఉండాలి - నూనె తినకూడదు - వేపుళ్ళు - గుడ్లు-పాలు-కాఫీ-టీలు అన్నీ నిషేదం" చెప్పాడు పెద్దమనిషి.

" ఇంక దేనికోసం బ్రతకాలి?" లలిత వాపోయింది.

" ఎంత ఓ రెండు మండలాలుంటే మీకే తెలుస్తుంది.."

ఏ పుట్టలో ఏ పాముందోనని ఒప్పుకుని ఓ రెండు వేలు పోసి ఆ మందు పుచ్చుకోవడం మొదలెట్టింది. కొంచెం పథ్యం ఉంటూ.

నెల అయింతర్వాత చూస్తే ఓ పదికేజీలు పెరిగింది... నెత్తినోరు మొత్తుకుని మానేసింది.

బరువు పెరుగుతున్నానన్న దిగులు -

తమ జంట వికారంగా ఉందన్న ఆవేదన -

తమకు పిల్లలు పుట్టలేదన్న బాధ -

తనకు మోకాలి నెప్పులు - దైనందిక జీవితంలో బాధలు!

" ఏయ్ డార్లింగ్ ! బాత్‌రూము తలుపు వెడల్పు చేయించు - చాలా యిరుగ్గా ఉంది. అయినా గోడలు, గదులు కూడా యిలా సంకోచించుకు పోతే ఎలా?" అని బాధపడింది.

" కాదు డార్లింగ్... అవి సంకోచించుకుపోలేదు - నువ్వు కాస్త వ్యాకోచించావు - ఏమైనా కొత్తది కట్టిస్తా!" చెప్పాడు.

ఓ రోజు నరసింహం గారు చూడ్డానికి వచ్చి లలితను చూసి బెదిరిపోయాడు. తనకన్న కూతురేనా అని అదిరిపోయాడు.

" అల్లుడూ ! నువ్వు ఓ యాభై కేజీల గుండురాయిని నెత్తిన పెట్టుకుని ఎంత దూరం ఎంతకాలం పరుగెత్తగలవు?" అడిగాడు.


" ఓ అరగంట మహా అయితే !" చెప్పాడు అప్పారావు.

" పాపం ! మరి మా అమ్మాయి నిత్యం ఓ అరవై కేజీల బరువును ఎల్లవేళలా మోస్తున్నది - దాని గతేంటి?" అడిగాడు.

" ఆమె లావు తగ్గడం ఏమో కాని - నేను మటుకు సన్నబడుతున్నాను. డాక్టర్ల


నేను పురిటి నుంచి వచ్చేదాకా! మీరు 3G కనెక్షన్ తీసుకుని, గంట...గంటకీ మీరెక్కడున్నారో....
సెల్‌లో..చూపండీ!


నేను పురిటి నుంచి వచ్చేదాకా! మీరు 3G కనెక్షన్ తీసుకుని, గంట...గంటకీ మీరెక్కడున్నారో....
సెల్‌లో..చూపండీ!


మా జాతకం అంతా... నా చేతులోనే వుంది! ఇంకా ఆయనేం చెబుతాడండీ!!
AVM

దగ్గరికి పోతే ఏమీ లేదు - డైటింగ్ చేయమంటారు. అప్పటికి రెండు పూటలా తినడం మానేసింది రైసు" చెప్పాడు.

" అలా కాదు అమ్మాయి ! వెంటనే ఇంట్లో ఉన్న పనిమనుషుల్ని మాన్పించెయ్యి. అంట్లు నువ్వే తోము - బట్టలు నువ్వే ఉతుకు. వంట కూడా నువ్వే చెయ్యి - మనం తినే తిండి - మనం చేసే పని సరిపోతే బరువు పెరగం. అలా కాకుండా తక్కువ పని చేస్తూ - అంటే తక్కువ శ్రమ చేస్తూ కాలరీలను పెంచుకుంటూ పోతే అది కొవ్వుగా మారుతుంది. కాబట్టి మన దైనందిన జీవితానికి ఎంత శక్తి అవసరమో అంతే శక్తినందించే ఆహారం తీసుకోవాలి" అని లలితకు ఉపదేశించాడు- నరసింహం తనకున్న అనుభవంతో.

చెప్పినవాడు నరసింహం - మామ గాబట్టి వెంటనే త్రాసు - ఔన్సు గ్లాసులు - కొలబద్దలు వగైరాలు కొని దాని ప్రకారం తినమని ఆదేశించాడు అప్పారావు లలితను.

" ఇలా తినే తిండిని తూకమేస్తే నాకు తినబుద్ధి కావడం లేదు" . అని ఓ రెండు రోజుల తర్వాత చెప్పింది లలిత మొహం వికారంగా పెట్టి. కొన్నాళ్ళకు, పక్కటౌన్లో ఓబేసిటీ క్లినిక్ తెరిచారు. బరువు తగ్గిస్తారు అని చెబితే అక్కడికి పోయారు. ఆహారం తగ్గించకుండా - ఎక్సర్‌సైజులు చెప్పకుండా తగ్గిస్తావని చెబితే వెళ్ళి ఓ ఐదువేలు కట్టారు.

రెండు రోజులకొకసారి మెషిన్ పెట్టి హింసపెట్టేవారు! యమధర్మరాజుకు తెలిస్తే నరకలోకంలో ఈ మిషిన్లను కూడా పాపులను శిక్షించడానికి ఉపయోగిస్తాడు.

ఓ రెండు నెలల్లో పది కేజీలు తగ్గింది. విజయోత్సాహంతో గంతులేసింది! ట్రీట్‌మెంటు ముగిసింది !!

కాని ముగిసిన ఒక నెలలోనే మళ్ళీ పది కేజీలు పెరిగింది. ఇంక నిరాశ, నిస్పృహ ఆవరించాయి.

" లలితా ! బరువు గురించి ఆలోచిస్తూ మన వివాహ జీవితం వ్యర్థం చేసుకున్నాం. హాయిగా ఏ నియమాలు లేకుండా దాంపత్య జీవితం అనుభవించి ఉంటే ఇద్దరు పిల్లలు పుట్టేవాళ్ళు - వాళ్ళ పోషణలోనే నువ్వు బరువు తగ్గేదానివి. పైగా ఎప్పుడూ దానిగురించే ఆలోచిస్తే నిజంగానే పెరుగుతాం. కాబట్టి ఆలోచించమాకు" అని చెప్పాడు.

" మీ కిచ్చిన వాగ్దానం నెరవేర్చలేక పోయాను" బాధపడింది లలిత.

" ఫర్వాలేదు - నేను కూడా పెద్దగా లావు కాలేకపోయాగా !"

" ఇంకోసారి డైటింగ్ చేసి చూస్తాను" చెప్పింది.

" వద్దు డియర్ - కొన్ని రోజులు ప్రకృతి చికిత్సా ఆశ్రమంలో ఉండి వద్దాం..." ఫైనల్‌గా చెప్పాడు - పేపర్లో చదివింది గుర్తుచేసుకుని.

లలిత అతని మాట వినింది. తప్పదు మరి.

వెళ్ళగానే అక్కడ ఆమెకు నిమ్మకాయరసం, తేనె యింకేదో ఇచ్చి నీళ్ళతో ఉపవాసాలు నెలరోజులు దాకా చేయించారు.


ఓ రెండు నెలలకు ఓ ముప్పయి కేజీలు తగ్గింది. చాలా హుషారుగా తిరగసాగింది. జీవితం పట్ల నూతన ఉత్సాహం వచ్చింది. ఆత్మ స్థయిర్యం పెరిగింది.


అలాగే అప్పారావు కూడా ఓ ఐదు కేజీలు పెరిగాడు.

'యోగా' అద్భుతమైన నివారణ యిస్తుందని గ్రహించారు.

" అప్పారావు ! ఇప్పుడు నాకు ధైర్యం వచ్చింది. ఎంత బరువు కావాలంటే అంత తగ్గగలను". లలిత నవ్వింది మనోహరంగా.

ఇప్పుడు అప్పారావుకు భవిష్యత్తు గురించి భయం లేదు - లలితకు దిగులు లేదు. ఇప్పుడు కేవలం 'ఆనందయోగం' అనుభవిస్తున్నారు ఆ దంపతులు.




మనకి ఓటేసిన వాళ్ళకు ముందు దొంగనోట్లు ఇచ్చాం! మనం గెలిచిన తర్వాత ఆనోట్లు తీసుకుని మంచి నోట్లు ఇచ్చాం!
మీ ఓటు నాకే.
ఓటర్ కార్డు, రేషన్ కార్డు, పాన్ కార్డు స్కూటర్ లైసెన్స్ కార్డు, డ్రైవింగ్ కార్డు ఏటియమ్ కార్డు, సూపర్ స్టోర్సు కార్డు డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు, డిష్ టీవీ కార్డు -- ఇంకా !!..
మిలార్డ్! నా క్లయింటు వృత్తి సన్యాసి ఏబ్రాసి, పిచ్చోడు, పిల్లలతో ఆడుకుంటూ వుంటే, చేతిలో చాకు జారి! అటుగా వెళ్తున్న ఆపిల్లకు తగిలి, వేళ్ళు తెగిపోయాయంతే!! ఇతను నిరపరాధి!!
నే చెప్పానా! లేదా!? మా పిల్లాడు అందరి పిల్ల వాళ్ళ లాగా చెయ్యడూ అని!!